సీఎం సహాయనిధి పేదలకు వరం


ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్ డివిజన్ ఆదిత్యనగర్‌కి చెందిన మహ్మద్ హుస్సేన్ అత్యవసర వైద్యచికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. కాగా అతనికి మంజూరైన రూ.2లక్షలకు సంబంధించిన పత్రాలను ఆదివారం లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయనిధి ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తంలా ఉపయోగ పడుతుందన్నారు. అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

30 మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ


చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 30 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం రూ.13.81 లక్షల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ, ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్న పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఎంతగానో తోడ్పాటును అందిస్తుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ కార్యాకర్తలు ఉన్నారు. అలాగే ఐఐటీ అడ్వాన్స్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించినందున మల్లంపేట్ గ్రామంలోని శ్రీ సాయి బాలాజీ ఎన్‌క్లేవ్ అధ్యక్షుడు జయవీర్‌భారతి దంపతుల కుమారుడు హస్వంత్‌రామసాయిని అభినందించారు.

విద్యార్థుల భవితకు బలమైన పునాది అవసరం

మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్


పాఠశాలను ప్రారంభిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

పేట్‌బషీరాబాద్, జూలై 21(ఆంధ్రజ్యోతి): గురువులు, తల్లిదండ్రులు.. విద్యార్థుల భవితకు పునాదులు వేసినప్పుడే వారు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం రంగారెడ్డినగర్ డివిజన్‌లోని బ్రైట్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి యారో కిడ్స్ పాఠశాలను ఆయన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అత్యధికంగా పేద కార్మికులు, కర్షక కుటుంబాలు స్థిర పడ్డారని, వారి పిల్లలకు తక్కువ ఫీజులతో మెరుగైన విద్యనందించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ విజయశేఖర్ గౌడ్, బీజేపీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి దివాకర్, జిల్లా కార్యదర్శి భరతసింహారెడ్డి, మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షుడు కె. రామేశ్వర్‌రెడ్డి, స్కూల్ వ్యవస్థాపకులు లయన్ వినోద్‌జాదవ్, వికాస్‌జాదవ్, బాలరాజు, నర్సింహులు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వ్యాసపౌర్ణమి వేడుకలు


పుష్పాలతో అలంకరించిన మహర్షి చిత్రపటం

భెల్‌కాలనీ, జూలై 21 (ఆంధ్రజ్యోతి): వ్యాసపూర్ణమి సందర్భంగా సోమవారం భెల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ యోగేశ్వర స్వామి ఆలయంలో వ్యాస మహర్షికి విశేష పూజలు నిర్వహించి సుగంధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. అనంతరం మండపంపై స్వామి ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి విష్వక్సేన పూజ, అభిషేకం, సామూహిక అర్చనలను నిర్వహించారు. అనంతరం సంగీత కళాకారులచే స్వరార్చన, సప్తగిరి సంకీర్తన, పవళింపు సేవ, మంగళాశాసనం తదితర విశేష కార్యక్రమాలు జరిగాయి.

చలో ఇందిరా పార్కు పిలుపునకు మద్దతు

అల్లాపూర్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని, వడ్డెరల అభ్యున్నతికి కార్పొరే షన్ ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌తో రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు ఇచ్చిన పిలుపును మద్దతు ఇస్తున్నట్లు కూకట్‌పల్లి నియోజకవర్గం వడ్డెర సంఘం అధ్యక్షుడు కుంచపు వెంకన్న తెలిపారు. ఆయన ఆదివారం మాట్లాడుతూ రేపటి ఇందిరా పార్కు సభాస్థలికి కులస్తులతో కలిసి బయలుదేరుతున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పేట్‌బషీరాబాద్, జూలై 21(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందాడు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మేడ్చల్‌కు చెందిన టి.ధనరావు(45) శనివారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై బోరబండకు బయలుదేరాడు. మార్గం మధ్యలో జీడిమెట్ల వద్ద గుర్తు తెలియని వాహనం ఆయన వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంతో పక్కనే ఉన్న డివైడర్‌పై పడటంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. కాగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం అర్ధరాత్రి మృతి చెందాడు. ఆయన సోదరుడు వెంకటేశ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అడ్డదిడ్డ పార్కింగ్.. సెయింట్ ఆన్స్ స్కూల్‌పై ఫిర్యాదు

పేట్‌బషీరాబాద్, జూలై 21(ఆంధ్రజ్యోతి): సర్వీస్ రోడ్డులో వాహనాలను అడ్డ దిడ్డంగా పార్కింగ్ చేసిన స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పేట్‌బషీరాబాద్ పోలీసులకు ట్రాఫిక్ ఎస్‌ఐ శ్యామ్‌బాబు ఫిర్యాదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం పేట్‌బషీరాబాద్‌లోని సెయింట్‌ఆన్స్ స్కూల్ భవనం ఎదుట సర్వీస్ రోడ్డులో ఇష్టారీతిన వాహనాలను పార్కు చేస్తుండటంతో సర్వీస్ రోడ్డులో ట్రాఫిక్ జామైంది. స్కూల్ యాజమాన్యం పేరెంట్స్ మీటింగ్ ఉందని పోలీస్ స్టేషన్‌లో అనుమతులు తీసుకోకపోవడం, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించడంతో స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డుకు మరమ్మతులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్


రోడ్డుపై పోసిన మట్టి


మట్టితో చదును చేసిన రోడ్డు

దుండిగల్, జూలై 21(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట గ్రామంలో రోడ్డుకు ఆదివారం వేకువజామునే మరమ్మతులు ప్రారంభించారు. ఆ రోడ్డు గుంతలమయంగా మారడంతో వరి నాట్లతో కౌన్సిలర్ నిరసన తెలిపిన వార్త ఆంధ్రజ్యోతి పత్రికలో ప్రచురితం కావడంతో ఆ కథనానికి దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించారు. టిప్పర్ల ద్వారా మట్టిని, కంకర పౌడర్‌ను తరలించి మరమ్మతు పనులు చేపట్టారు.

పోటెత్తిన భక్తజనం

- ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు
- బాబా ఆలయాల్లో భక్తుల కిటకిట
- భజనలు, పాటలతో సందడి
- పలు చోట్ల ఘనంగా గురువులకు సన్మానం


భాగ్యనగర్ కాలనీ సాయిబాబా ఆలయంలో మంత్రి సీతక్క


కూకట్‌పల్లి వివేకానందనగర్‌లోని చిత్తారమ్మ ఆలయంలో ఎంపీ ఈటల రాజేందర్


టెలికాంనగర్ సాయిదత్తగణపతి ఆలయంలో ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి


బాలాజీనగర్ బాబా ఆలయంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి

గురుపౌర్ణమి సందర్భంగా ఆదివారం నగరంలోని ఆలయాల్లో భక్తుల కోలాహలం నెలకొంది. వేకువజాము నుంచే భక్తులు పోటెత్తారు. ప్రధానంగా సాయిబాబా ఆలయాలు కిక్కిరిసాయి. దీంతో బాబా దర్శనానికి గంటల కొద్దీ సమయం పట్టింది. సాయినాథునికి క్షీరాభిషేకం, పుష్పాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పలు చోట్ల మేళతాళాలు, డప్పుచప్పుళ్ల మధ్య స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో బాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పలు విద్యాసంస్థలు, ఆలయాల్లో తమ గురువులను ఘనంగా సన్మానించారు.


మహాదేవపురం సాయిబాబా ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు


పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి


గురువులను సన్మానిస్తున్న విద్యార్థులు


ప్రగతినగర్‌లో బాబా ఆలయంలో ఎమ్మెల్యే వివేకానంద్, దన్‌రాజ్ యాదవ్


బ్యాంక్ కాలనీ బాబా ఆలయంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డి


ఫతేనగర్ డివిజన్ రామాలయంలో..


బాలానగర్ సాయినగర్ సాయినాగేంద్ర ఆలయంలో..

వదలని వాన.. అధ్వానంగా రోడ్లు




మియాపూర్, కొండాపూర్‌లో రోడ్ల దుస్థితి

నగరంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. బీహెచ్‌ఈఎల్ చౌరస్తాలో జరుగుతున్న మరమ్మతు పనులతో రోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో ఆ రోడ్డులో వెళ్లాలంటేనే వాహనదారులు జంకుతున్నారు. మియాపూర్, హాఫీజ్‌పేట, గచ్చిబౌలి, కొండాపూర్, రాయదుర్గంలోనూ ఇదే దుస్థితి. వీడని ముసురుతో అత్యవసర పనుల నిమిత్తం బయటకు వచ్చినవారు సకాలంలో ఇంటికి వెళ్లలేక ఇబ్బందులు పడ్డారు. -మియాపూర్,జూలై21(ఆంధ్రజ్యోతి):

ఎల్లమ్మ కల్యాణంలో అల్లర్లు సృష్టించేందుకు యత్నించిన

ఏడుగురు నిందితుల అరెస్ట్

అమీర్‌పేట, జూలై 21 (ఆంధ్రజ్యోతి): బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం, 10న జరిగిన రథోత్సవంలో అల్లర్లు సృష్టించేందుకు యత్నించిన ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసిన ఎస్‌ఆర్‌నగర్ పోలీసులు వారివద్ద నుండి 3 కత్తులు, 43 గ్రాముల గంజాయి, హాష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకుని శనివారం రిమాండ్‌కు తరలించారు. గత సంవత్సరం జరిగిన కత్తిపోట్ల ఘటన నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు ముందుస్తుగా 50 మందిని గుర్తించి బైండోవర్ చేశారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి ఆదివారం వెల్లడించారు. నేరేడ్‌మెట్ శివాలయం టెంపుల్ వీధి వినాయకనగర్‌కు చెందిన అర్జున్ (20)ని అదుపులోకి తీసుకుని ఇతని వద్ద నుంచి కత్తితో పాటు మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అలాగే గౌతమ్‌నగర్ బోయిన్‌పల్లికి చెందిన ర్యాపిడో నడిపించే కురాకుల హరీష్ (24), ముషీరాబాద్ కవాడిగూడ కోదండరెడ్డి నగర్‌కు చెందిన జక్కుల సాయికుమార్ యాదవ్‌ను అదుపులోకి తీసుకుని వీరి వద్ద నుంచి రెండు కత్తులు, రెండు సెల్ ఫోన్లు, ఒక బైకును స్వాధీనం చేసుకున్నారు. గండిపేట మండలం పీరంచేరువు హనుమాన్ హిల్స్‌కు చెందిన బక్కాని అరుణ్ అలియాస్ ఎంసీ స్టాన్, సనత్‌నగర్ అయ్యంగార్ బేకరీ సమీపంలో ఉంటున్న సయ్యద్ హామీద్ అలియాస్ శివ(19) బీకేగూడ పార్క్ సమీపంలో ఉంటు న్న ప్రసన్న (31) బోరబండ సైట్ త్రి ఎస్‌ఆర్‌ఆర్ పురంకు చెందిన గడ్డ ప్రనయ్ (19)లను అరెస్ట్ చేసిన పోలీసులు 37 గ్రాముల గంజా యి, 10 గ్రాముల హాష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న బోనాల వేడుకల్లో అల్లర్లు జరుగకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎంగా ప్రశాంత్

బాలానగర్, జూలై 21(ఆంధ్రజ్యోతి): జిల్లా పరిశ్రమలకేంద్రం జీఎం రవీందర్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సంగారెడ్డి జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం ప్రశాంత్‌కుమార్‌కు బాధ్యతలు అప్పగించారు. కాగా ఆయన ఆదివారమే బాధ్యతలు చేపట్టినట్లు తెలిసింది. రవీందర్ యాదాద్రి భువనగిరి జిల్లా జీఎంగా వెళ్లారు. రవీందర్‌తో పాటు డీఐసీలో డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు కమిషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్‌కు బదిలీ అయ్యారు.

మినీ థియేటర్‌ను ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్

మియాపూర్, జూలై 21(ఆంధ్రజ్యోతి): మాదాపూర్ డివిజన్ గోకుల్‌ప్లాట్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన టీబీ స్టూడియో మినీథియేటర్‌ను శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆదివారం ప్రారంభించారు. ఆయనతో పాటు శేరిలింగంపల్లి పార్టీ ఇన్‌చార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ , నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, నల్ల సంజీవరెడ్డి, బాలింగ్ యాదగిరిగౌడ్, సతీశ్‌రెడ్డి, ఆదినారాయణ, జీవీ రెడ్డి, రాజేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి అత్యాధునిక వైద్యం


జ్యోతిప్రజ్వలన చేస్తున్న ఎంపీ మల్లు రవి, మాజీ మంత్రి హరీశ్‌రావు


కేపీహెచ్‌బీకాలనీ, జూలై 21 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1లో నూతనంగా ఏర్పాటు చేసిన క్లేయో స్కిన్, హెయిర్, బాడీ లేజర్ క్లినిక్‌ను ఆదివారం ఎంపీ మల్లు రవి, మాజీ మంత్రి హరీశ్‌రావు, మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ, కేపీ వివేకానంద్, కార్పొరేటర్లు శిరీష, శ్రీకాంత్‌లు కలిసి ప్రారంభించారు. నిర్వాహకులు డాక్టర్ వాణి, డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ అత్యాధునికమైన పరికరాలతో నిపుణులైన వైద్య సిబ్బందితో చికిత్సలు అందిస్తామన్నారు. సైడ్ ఎఫెక్ట్ లేకుండా చర్మ సౌందర్యాన్ని పెంచేందుకు చికిత్సలు చేస్తామన్నారు. కార్యక్రమంలో బాబురావు, శ్రావణ్‌కుమార్, నాయకులు గొట్టిముక్కల పాండు రంగారావు, సత్యం శ్రీరంగం పాల్గొన్నారు.


మూసాపేట ఆలయంలో పూజల్లో పాల్గొన్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్లు


భెల్ టౌన్‌షిప్‌లోని ఓ స్కూల్‌లో విద్యారులు, ఉపాధ్యాయులు


దుండిగల్ దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

శాకంబరీ దేవిగా అమ్మవారు



కేపీహెచ్‌బీ ఆరోఫేజ్‌లోని విజయదుర్గా రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం అమ్మవారు శాకంబరీ దేవిగా దర్శనమిచ్చారు. పలు రకాల కూరగాయలతో అమ్మవారిని అలంకరించారు. -కేపీహెచ్‌బీకాలనీ, జూలై 21 (ఆంధ్రజ్యోతి)

వైభవం.. ఆషాఢ బోనం

- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- ప్రత్యేక పూజలు చేసిన ప్రజాప్రతినిధులు

ఫతేనగర్, జూలై 21(ఆంధ్రజ్యోతి): నగరంలో ఆషాఢ బోనాలు వైభవంగా నిర్వహించారు. ఆదివారం భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. పోతరాజుల నృత్యాలు, డప్పుచప్పుళ్లతో ఆలయాల పరిసరాలు సందడిగా మారాయి. ఫతేనగర్ డివిజన్ పరిధి హెచ్‌పి రోడ్డులోని ముత్యాలమ్మ, ఇండస్ట్రియల్ ఏరియాలోని ఈదమ్మ ఆలయంలో ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్, మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు భిక్షపతి పాల్గొన్నారు.

హెచ్‌పీ రోడ్డులోని మైసమ్మ ఆలయంలో..

హెచ్‌పీ రోడ్డులోని మైసమ్మ ఆలయంలో బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బీజేపీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి మాధవరం కాంతారావు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రామ్మోహన్, సతీష్, తులసీ, యాదగిరి, శేషు, వినయ్, రమేష్ పాల్గొన్నారు.

మూసాపేట్ హెచ్‌పీ రోడ్డులో..

కేపిహెచ్‌బి కాలనీ, జూలై 21 (ఆంధ్రజ్యోతి): మూసాపేట్ హెచ్‌పీ రోడ్డులో మైసమ్మ తల్లి బోనాల సందర్భంగా భక్తుల కోలాహలం నెలకొంది. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. కార్యక్రమంలో మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, పలువురు స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

గచ్చిబౌలి డివిజన్‌లో..

గచ్చిబౌలి, జూలై 21(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ హెచ్‌సీయూ టెలిఫోన్ క్వార్టర్స్‌లోని రేణుక ఎల్లమ్మతల్లి దేవాలయంలో బోనాలు ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇక్కడ నిర్వహించిన ప్రత్యేక పూజల్లో శేరిలింగంపల్లి బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

భెల్ టౌన్‌షిప్‌లో..

భెల్‌కాలనీ, జూలై 21 (ఆంధ్రజ్యోతి): భెల్ టౌన్‌షిప్‌లోని స్పెషల్‌కేర్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. కాలనీలోని స్త్రీ సంక్షేమ కేంద్రంలో విద్యార్థులు పోతరాజు, అమ్మవారి వేషధారణలతో తిరుగుతూ బోనాలతో డ్యాన్స్‌లు చేశారు. వారి ఆటపాటలు అక్కడున్నవారిని అలరించాయి.


హెచ్‌పీ రోడ్డులోని నల్ల పోచమ్మ ఆలయలో కార్పొరేటర్ సతీశ్‌గౌడ్


పూజల్లో పాల్గొన్న బీజేపీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, నాయకులు